# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
చెన్నుపాటి భవన్, గగన్‌మహల్ రోడ్ నం.7, దోమల్‌గూడ, హైదరాబాద్-29
Ph .No: 27677242 Fax No: 27650366. email: aputf2000@yahoo.com; website : www.aputf.org


సర్కులర్ నం.18/2011-12 తేది. 27.12.2011

**కామ్రేడ్స్ !**

రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశములు 2011 డిసెంబర్ 17,18 తేదీలలో కాకినాడలో జరిగాయి. 8 నెలల కాలము ఉద్యమ సమీక్ష చేసి నూతన కర్తవ్యాలు రూపొందించుకొన్నాము. తూర్పుగోదావరి జిల్లా శాఖ నిర్వహణ ఏర్పాట్లు చేసి, ఘనమైన ఆతిథ్యం ఇచ్చింది. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెల్పుతున్నాము.

**1. కార్యవర్గ సమావేశాలు సమీక్ష :** విస్తృత కార్యవర్గ సమావేశమునకు 222 మంది డెలిగేట్స్ హాజరు కావలసి ఉంది. వివరాలు కార్యవర్గ హాజరు పట్టికలో యివ్వడమైనది. మారిన నిబంధనల ప్రకారం సంఖ్య తగ్గించినా హాజరు (65) శాతం సంతృప్తికరంగా లేదు. జిల్లాశాఖ ప్రధాన బాధ్యులు, ఆ జిల్లాల రాష్ట్ర ఆఫీసు బేరర్లు దీనిపై దృష్టి పెట్టాలి. ప్రారంభ సమావేశం 10 గంటలకి పతాకావిష్కరణలతో ప్రారంభించాం. సీనియర్ నాయకులు ఉద్యమపతాకాన్ని జి. చిట్టిబాబు, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని పి. పుల్లయ్య ఆవిష్కరించారు. పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ ప్రారంభ సందేశమిచ్చారు. కె. జార్జివిక్టర్, కె.ఎస్. లక్ష్మణరావు, వై. శ్రీనివాసులురెడ్డిలు సందేశాలు ఇచ్చారు. 17వ తేదీ పెన్షనర్ల జాతీయ దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఉద్యమంలో పని చేసి రిటైరైన నాయకుల్ని అభినందించాము. నివేదికలు ప్రవేశ పెట్టాము. మధ్యాహ్నం 3:30 నుండి 8:30 వరకు, 18వ తేదీన 9:30 నుండి 1:00 గంట వరకు నివేదికలపై చర్చలు, ఆమోదం జరిగింది. మాజీ ఎమ్మెల్సీ డి. రామిరెడ్డి, ఎమ్మెల్సీ వి. బాలసుబ్రహ్మణ్యంలు సందేశాలు ఇచ్చారు. 18వ తేదీ ఉదయం మహిళా సదస్సు జరిగింది. సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్. పుణ్యవతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొన్ని కర్తవ్యాలు రూపొందించడం జరిగింది.
మధ్యాహ్నం 2:00 గంటలకు ప్రదర్శన, 3:00 గంటలకు 800 మందితో ఉద్యమ సదస్సు అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. నారాయణ అధ్యతన జరిగిన ఉద్యమ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ వి. బాలసుబ్రహ్మణ్యం నేటి విద్యారంగ పరిస్థితిపై ప్రసంగించారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఐ. వెంకటేశ్వరరావులు విస్తృత కార్యవర్గ కర్తవ్యాల గురించి వివరించగా ఎమ్మెల్సీ కె. జార్జివిక్టర్, సహాధ్యక్షులు ఎం. సంయుక్త సందేశాలు యిచ్చారు. విస్తృత కార్యవర్గ సమావేశాలు జయప్రదంగా జరిగాయి.

**2. రాష్ట్ర విస్తృత కార్యవర్గం కర్తవ్యాలు :**

1. అప్రెంటిస్ జీతం పెంపు, పండిత, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్, స్పెషల్ టీచర్ల సర్వీసు, నోషనల్ ఇంక్రిమెంట్లు ఇతర సమస్యలపై డిసెంబరు 15 నుండి జరుగుతున్న శిక్షణా తరగతుల్లో భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చారు.
2. రెండోదశ పోరాట కార్యక్రమంగా 23.01.2012న జిల్లా కలెక్టరేట్స్ ఎదుట పికెటింగ్‌లు చేయాలని, అదే రోజు పాఠశాల విద్యా డైరెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేయాలి (రంగారెడ్డి, మెదక్, హైదరాబాద్ జిల్లాలు పాల్గొనాలి.)
3. బడ్జెట్ సమావేశాలు సందర్భంగా 'చలో అసెంబ్లీ' నిర్వహించాలి
4. ఉద్యమ తరగతులు : జనవరి 11,12 తేదీలలో కోస్తా, రాయలసీమ జిల్లాలలో శిక్షణా తరగతులు నిర్వహించాలి. తెలంగాణ ప్రాంత జిల్లాలలో వేసవి సెలవులలో తరగతులు నిర్వహించాలి. పాఠాలు : 1) ఉద్యమ చరిత్ర (2) సర్వీసు రూల్స్ (3) సంఘ నిర్మాణం పని పద్ధతులు (4) విద్యారంగ పరిణామాలు (5) లీవురూల్స్

**3. మూడు రోజుల క్లాసులకు పాఠాలు :**

1) ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర (2) సర్వీసు రూల్సు మరియు ఫిక్సేషన్స్ (3) సంఘ నిర్మాణం-నిబంధనావళి (4) ఆర్థిక విధానాలు (5) యుటియఫ్ పని విధానం (6) విద్యారంగ పరిణామాలు (7) లీవ్ రూల్సు, జిఐఎస్, ఎపిజిఎల్ఐ

**4. హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయ భవన విస్తరణ కార్యక్రమం :** సెల్లార్, రెండు అంతస్థులతో నిర్మాణం, ఇందుకు 30 లక్షల రూపాయిలు ఖర్చవుతుంది. భవన నిధి బకాయిలు 2012 మార్చి 10 కంటే ముందుగా చెల్లించాలి. (ఎ) అమరజీవి అప్పారి వెంకటస్వామి గారి స్మారకోపన్యాం. 2012 మార్చి 10, ఉదయం 10 గంటలకు(తిరుపతి), (బి) అమరజీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతి (మార్చి 21) రోజు భవన నిర్మాణం ప్రారంభం.

**5. చెన్నుపాటి శతజయంతి**

1) డెమ్మీ సైజు ఫోటోలు వేసి అందించాలి (2) చెన్నుపాటి ఉద్యమ చరిత్ర పుస్తకం వేయాలి (3) శతజయంతి సందర్భంగా మాట్లాడేందుకు నోటు ఇవ్వాలి (4) వ్యాస రచన జిల్లా, రాష్ట్ర స్థాయిలలో జరపాలి (5) చెన్నుపాటి విగ్రహాన్ని గుంటూరు డిఇఓ ఆఫీసు ముందు ఏర్పాటు చేయాలి (6) విజయవాడ ఆఫీసు ఆవరణలో విగ్రహ ప్రతిష్ఠాపన (7) 2012 ఏప్రిల్‌లోపు మండలాలు, జిల్లాలు శతజయంతి ఉత్సవాలు జరపాలి (8) 2012 జులై 1న రాష్ట్ర స్థాయిలో గుంటూరులో ముగింపు సభ.

**6. ప్రభుత్వ విద్యారంగ రక్షణకై విశాల ఉద్యమం నిర్మించాలి !**

- ప్రస్తుతం ప్రభుత్వ విద్యారంగం బలహీనపడుతున్నది
- ప్రజల భాగస్వామ్యం నామమాత్రంగా ఉన్నది
- ఉపాధ్యాయులు మరింత పట్టుదలతో పనిచేస్తూ ప్రమాణాలు ఫలితాలు మెరుగు పరుచుకోవాలి
- ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం పేరిట ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచే చర్యలను ప్రతిఘటించాలి
- కలిసివచ్చే శక్తుల, భావసారూప్యం గల సంఘాలతో విద్యావికాస వేదికలను ఏర్పాటు చేసి విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్మించడానికి ప్రణాళిక రూపొందించాలి.

**7. 2012 జనవరి 6న గిరిజన సంక్షేమశాఖ కార్యాలయం వద్ద ధర్నా :** వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని, ఇతర సమస్యలపైన జరుగుతుంది. కోటాలు ఖమ్మం 200, తూ॥గో॥100, ప॥గో॥ 50, విశాఖ 50, విజయనగరం 50, వరంగల్ 50, అదిలాబాద్ 50, శ్రీకాకుళం 20, ఎం. నగర్ 20, కర్నూలు 10 సమీకరించాలి.

**8. ఉద్యమ శిక్షణా తరగతులు :** బోధకుల శిక్షణ శిబిరం డిసెంబర్ 26న విజయవాడ ఉపకార్యాలయంలో జరిగింది. విద్యారంగ సంస్కరణలు గురించి ఎన్. నారాయణ, (2) ఉద్యమ చరిత్ర ఐ. వెంకటేశ్వరరావు (3) నిర్మాణం, పని పద్ధతులు ఎం.ఏ.కె.దత్ (4) లీవు రూల్స్ సిహెచ్. రవి (5) సర్వీసు రూల్స్ ఫిక్సేషన్స్ ఎ. నర్సిరెడ్డి బోధించారు. శిక్షణ పొందినవారు జిల్లా ఉద్యమ తరగతుల్లో బోధించడానికి శిబిరం ఉపయోగపడుతుందని చెప్పారు.

**9. డిఎస్‌సి 2008 ఉపాధ్యాయులకు** పని దినాల్లో 25 రోజులపాటు ఇచ్చే శిక్షణను వాయిదా వేయాలని డిసెంబర్ 27న ఆర్‌విఎం డైరెక్టర్‌తో ప్రాతినిధ్యం చేయగా వాయిదా వేయుటకు అంగీకరించారు.

**10. 2012 మార్చి 10,11 తేదీలలో తిరుపతిలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగుతుంది.**

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి

**విస్తృత కార్యవర్గం నాటి సభ్యత్వం -జనర్ ఫండ్ - భవన నిధి 18.12.2011**

| క్ర. సం. | జిల్లా | చేరిన సభ్యత్వం | సభ్యత్వం కోటా చెల్లింపు | జనరల్ ఫండ్ కోటా చెల్లింపు | యుటియఫ్ భవన నిధి బకాయిలు | విస్తృత కార్యవర్గ హాజరు - డిసెంబర్ | | | ఉద్యమ తగరతుల హాజరు 26.12.2011 | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | 68% | 63% | సదస్సు హాజరు | విద్యా రంగం | ఉద్యమ చరిత్ర | నిర్మాణం | లీవ్ రూల్స్ | సర్వీస్ రూల్స్ | మొత్తం హాజరు |
| | | | | | | 17.12.2011 | 18.12.2011 | 18.12.2011 | | | | | | |
| 1 | శ్రీకాకుళం | 3500 | 70000 | 6700 | 175000 | 6/8 | 5/8 | 4 | 1 | 1 | 1 | | | 3 |
| 2 | విజయనగరం | 3290 | 65800 | 8374 | 65500 | 7/10 | 7/10 | 2 | 1 | 1 | 2 | 1 | 3 | 8 |
| 3 | విశాఖపట్నం | 1800 | 36000 | | 96000 | 6/8 | 4/8 | 1 | | | | | | |
| 4 | తూర్పుగోదావరి | 13317 | 266340 | 130000 | | 12/14 | 12/14 | 90 | 1 | 1 | 1 | | 1 | 4 |
| 5 | పశ్చిమగోదావరి | 10503 | 210060 | 48830 | 60000 | 8/13 | 11/13 | 35 | 1 | 1 | | 1 | 1 | 4 |
| 6 | కృష్ణ | 8000 | 160000 | 33962 | | 9/10 | 7/10 | 5 | | 1 | | 1 | 2 | 4 |
| 7 | గుంటూరు | 10075 | 201500 | 15000 | 230000 | 11/14 | 4/14 | | 2 | | 3 | 1 | 1 | 7 |
| 8 | ప్రకాశం | 9570 | 191400 | 50000 | 350000 | 3/12 | 4/12 | | 2 | 2 | 1 | 2 | 2 | 9 |
| 9 | నెల్లూరు | 8000 | 160000 | 38000 | 249000 | 6/12 | 7/12 | 2 | 1 | 1 | | 1 | 2 | 5 |
| 10 | చిత్తూరు | 6500 | 130000 | 3000 | 180000 | 5/12 | 4/12 | | 1 | 1 | | 2 | 1 | 5 |
| 11 | కడప | 3102 | 62040 | 4449 | 49000 | 5/8 | 3/8 | | 1 | | 1 | 1 | 1 | 4 |
| 12 | కర్నూలు | 3000 | 60000 | 3363 | 87000 | 6/8 | 4/8 | 2 | 1 | 1 | 1 | 1 | 1 | 5 |
| 13 | అనంతపురం | 3020 | 60400 | 3000 | 125000 | 7/10 | 6/10 | 2 | 1 | 1 | 1 | 1 | 1 | 5 |
| 14 | ఖమ్మం | 6025 | 120500 | 30000 | | 9/9 | 8/9 | 13 | 2 | 2 | 2 | 2 | 2 | 10 |
| 15 | వరంగల్ | 100 | 2000 | | 125000 | 5/10 | 5/10 | | | | | | | |
| 16 | కరీంనగర్ | 250 | 5000 | | 46000 | 2/2 | 2/2 | | | | | | | |
| 17 | అదిలాబాద్ | | | | 75000 | 1/3 | 3/3 | | | 1 | | | 1 | 2 |
| 18 | ఎం. నగర్ | 310 | 6200 | | | 6/8 | 6/8 | 3 | 1 | 1 | 1 | 1 | 1 | 5 |
| 19 | నల్లగొండ | 3350 | 67000 | 5000 | | 7/9 | 7/9 | 2 | 1 | 1 | 2 | 1 | 1 | 6 |
| 20 | నిజామాబాద్ | 100 | 2000 | | | 4/9 | 4/9 | 1 | 1 | 1 | 1 | | 1 | 4 |
| 21 | మెదక్ | 300 | 6000 | | | 5/8 | 5/8 | 4 | 1 | | 1 | 1 | | 3 |
| 22 | రంగారెడ్డి | 200 | 4000 | | | 3/5 | 5/5 | 2 | | 1 | 1 | 1 | 1 | 4 |
| 23 | హైదరాబాద్ | 1711 | 34220 | 10631 | | 8/9 | 7/9 | 1 | | 1 | 1 | 1 | 1 | 4 |
| | రాష్ట్ర కేంద్రం | 9 | 900 | | | 11/11 | 9/11 | | | 1 | 2 | | | 3 |
| | మొత్తం | 96032 | 1921360 | 390309 | 1912500 | 151/222 | 139/222 | 169 | 19 | 20 | 22 | 19 | 24 | 104 |

విస్తృత కార్యవర్గంనకు ప్రకాశం 5గురు, కర్నూలు ఒకరికి పర్మిషన్ ఇవ్వడమైనది